విద్యుత్ స్తంభం ఢీకొన్న హెచ్.పీ గ్యాస్ వ్యాన్

- తప్పిన పెను ప్రమాదం - రూ.17వేలు ఫైను - ఏఈ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కూనాయవలసలో సోమవారం బొబ్బిలి శ్రీ వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వ్యాను డ్రైవరు డి సూరిబాబు, వీధులలో డోర్ డెలివరీ చేస్తున్న సమయంలో వ్యాను బ్యాక్ చేస్తుండగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెర్లాం విద్యుత్ శాఖ ఏ ఈ దృష్టికి లైన్మెన్ వి రాంబాబు తెలిపారు. వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఈ టి శ్రీనివాసరావు జరిగిన నష్టానికి 17 వేలు ఎస్టిమేషన్లు వేసి బొబ్బిలి విద్యుత్ శాఖ డీఈ గారికి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అయితే గ్రామస్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

30వేల ఇళ్లకు పిఎం సూర్యఘర్ పథకం

- ఫిబ్రవరి నుంచి యూనిట్లు ఏర్పాటు

- వెండార్‌గా మహిళా సంఘాలు

- కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మొదటి విడతగా జిల్లాలో సుమారు 30 వేల ఇళ్లకు పిఎం సూర్యఘర్ పథకం క్రింద సౌర విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఫిబ్రవరి నుంచి యూనిట్ల ఏర్పాటు ప్రారంభించి, మార్చినాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పథకం అమలుపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 24,754 మంది ఎస్‌సి లబ్దిదారులు, 4,569 మంది ఎస్‌టి లబ్దిదారులు, 6,897 మంది ఇతర లబ్దిదారులు ఈ పథకం క్రింద తమ పేర్లను రిజిష్టర్ చేసుకున్నారని కలెక్టర్ చెప్పారు. మున్సిపాల్టీలకు సంబంధించి విజయనగరం అర్బన్‌లో 2,176 మంది, బొబ్బిలిలో 479 మంది, రాజాంలో 579 మంది, నెల్లిమర్లలో సుమారు 150 మంది ఎస్‌సీ లబ్దిదారులను గుర్తించినట్లు తెలిపారు. రిజిష్ట్రేషన్ చేసుకున్నవారంతా ఏయే మహిళా సంఘాల పరిధిలోకి వస్తారో, మున్సిపాల్టీలు, గ్రామాల వారీగా సర్వే పూర్తి చేసి, జాబితాలను ఈ నెలాఖరులోగా రూపొందించాలని ఆదేశించారు. వీరిలో స్వయంశక్తి సంఘాల సభ్యులకు స్త్రీనిధి ద్వారా, ఇతర సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించి, పిఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయించాలని సూచించారు. యూనిట్ల ఏర్పాటును ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభించి, మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఔత్సాహిక స్వయం శక్తి సంఘాలను సైతం వెండార్‌లుగా గుర్తించి, వారికి యూనిట్లను ఏర్పాటు చేసే కాంట్రాక్టును ఇప్పించడం ద్వారా సంఘాలకు కొంతవరకు ఆదాయాన్ని సమకూర్చాలని సూచించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ పథకం గురించి మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. 1 కిలోవాట్ యూనిట్ ఏర్పాటుకు సుమారు రూ.90,000 నుంచి రూ.లక్షా, 20,000 వరకు, రెండు కిలోవాట్ల యూనిట్ ఏర్పాటుకు రూ.లక్ష నుంచి రూ.లక్షా,40వేలు వరకు, 3 కిలోవాట్ల యూనిట్ ఏర్పాటుకు రూ.2 లక్షలు నుంచి రూ.2.20 లక్షలు వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. దీనిలో 1 కిలోవాట్ యూనిట్‌కు రూ.30వేలు, రెండు కిలోవాట్ల యూనిట్‌కు రూ. 60వేలు, 3 కిలోవాట్ల యూనిట్ ఏర్పాటుకు రూ.78వేలను ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తోందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎస్‌టి ప్రాంతాల్లో రేకుల ఇళ్లపై కూడా యూనిట్లను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లపై దృష్టి పెట్టాలని, రేపటినుంచి వారికి అవగాహన కల్పించి, అక్కడికక్కడే రిజిష్ట్రేషన్లను చేయించాలని మున్సిపల్ కమిషనర్, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఆర్‌డిఏ పిడి కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి చిట్టిరాజు, ఎల్‌డిఎం వివిఆర్ మూర్తి, జెడిఏ విటి రామారావు, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, గ్రౌండ్‌వాటర్ డిడి దుర్గాప్రసాదరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీనాయన పై చౌకబారు ఆరోపణలు ఖండించండి

టిడిపి రాష్ట్ర న్యాయ విభాగం జనరల్ సెక్రెటరీ, న్యాయవాది గంటి గోపాలకృష్ణ శర్మ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఏపీ లోకయుక్త కార్యాలయానికి ఎమ్మెల్యే బేబీనాయన భూ సీలింగు భూములు కబ్జాకు పాల్పడ్డారని. ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులకు భూమి పైన ఎటువంటి హక్కులు లేవని ఫిర్యాదు పూర్తిగా నిరాధారమైనదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర న్యాయవిభాగం జనరల్ సెక్రెటరీ గంటి గోపాలకృష్ణశర్మ ఆరోపణలు ఖండించారు. బొబ్బిలి రాజులు అనేక సామాజిక సేవలో ముందంజలో ఉంటారని పేదల భూముల ఆక్రమించే స్థితిలో లేరని బొబ్బిలి రాజులపై , గొల్లపల్లి రెవిన్యూ గ్రామ రెవెన్యూ అధికారి గొట్టాపు సింహాచలం పై చేసిన ఆరోపణలన్నీ నిరాధర మైనవని అందుకు సంబంధించిన భూ రికార్డులను టిడిపి రాష్ట్ర న్యాయ విభాగం జనరల్ సెక్రెటరీ గంటి గోపాలకృష్ణ శర్మ విలేకరులు ముందు ప్రదర్శించారు. గొల్లపల్లి రెవెన్యూ కి సంబంధించిన సర్వే నంబరు 632,633,634,635 భూములను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన ఆక్రమించుకున్నట్లు ఏపీ లోకాయుక్త కార్యాలయానికి ఫిర్యాదు నెంబర్ (నం.2258/2024/బి1)నమోదయ్యిందని, అసలు ఫిర్యాదిదారులు ఆరోపిస్తున్న భూమికి, ఈ సర్వే నంబర్లకి సంబంధం లేదని స్పష్టం చేశారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం తమవద్ద నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిన భూమి కన్నా అదనంగా తీసుకున్న నేపథ్యంలో, రాజా ఆర్.వీ.ఎస్.కే.రంగారావు (బేబీనాయన తాతగారు) 1978లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగుతున్న సమయంలోనే, 1991లో ఈ 8 ఎకరాల భూమిని కొందరికి అప్పటి ప్రభుత్వం కేటాయించింది(డి-పట్టా)..కానీ, ప్రభుత్వం భూమి ఇచ్చినప్పటి నుంచి వారు(డి-పట్టా పొందిన అసలు వ్యక్తులు) ఏనాడూ ఆ భూములను సాగు చేయలేదని రెవెన్యూ అధికారుల ధ్రువీకరించాలని తెలిపారు. ఇప్పుడు ఆరోపిస్తున్న వారికి ఈ భూమికి ఎటువంటి సంబంధం లేదు..మొదటగా ప్రభుత్వం నుంచి పట్టా పొందినవారు వేరు2007వ సంవత్సరంలో పార్వతీపురం ఆర్డీవో గారు మరియు అప్పటి బొబ్బిలి తహసీల్దారు జరిపిన విచారణలో కూడా ఆ భూమిలో ఎటువంటి సాగు జరిపినట్లు దాఖలా లేనందున, తిరిగి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని,అప్పటికే తమవద్ద నుంచి అదనంగా ప్రభుత్వం భూమిని స్వాధీనంచేసుకుంది అని, తమ భూమి తమకు అప్పగించాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన రాజవంశీయులకు తిరిగి ఆ భూమిని అప్పగించాలని 2017లో హైకోర్టు ఉత్తరువులు జారీ చేసిందని, న్యాయస్థానం ఆదేశానుసారం ప్రభుత్వ అధికారులు 2018లో 8ఎకరాల భూమిని రాజవంశీయులకి అప్పగిస్తున్నట్లు ఎల్పిసి 993/75/తేది. 31.08.2018)ఆర్డర్ విడుదల చేశారు. ఆ భూమికి (సర్వే నెంబర్ 619-2బి) సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలను 2019లోనే లో ఇవ్వడం జరిగిందని వివరించారు.ఎమ్మెల్యే బేబీనాయన పై బురదజల్లే విధంగా ఈ ఆరోపణలు చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బేబీ నాయన ఎటువంటివారో తెలుసునని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితిలోలి లేరని అన్నారు..అవసరమైతే ఆరోపణలు చేసినవారిపై పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకై ఎమ్మెల్యే కోండ్రు స్థల పరిశీలన

విశాలాంధ్ర-రాజాం: రాజాంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు కోసం రాజాం బొబ్బిలి రోడ్డులో గల కాళీఅయిన పాత ఐటీఐ భవనాన్ని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ భవనాన్ని పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతంగా చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విశాఖ డెయిరీ రైతుల కష్టాలపై స్పందించాలి

ఎపి పాలరైతుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం: విశాఖ డెయిరీ పాలరైతులను అనేక కష్టాలకు గురిచేస్తోందని, రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిష్కారించాలని ఎపి పాలరైతులసంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం ఎపి పాలరైతుల సంఘం అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు ఆద్వర్యంలో పలువురు జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత 3నెలలుగా లీటర్‌కు రూ.2.60 నుంచి 4 వరకు విశాఖ డెయిరీ ధరను తగ్గించిందని, ఈవిషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. తాజాగా పాలు అధికంగా ఉన్నాయనే కారణం చూపిస్తూ ప్రతీ రైతు వద్ద 10శాతం పాలును తిరిగి వెనక్కి పంపిస్తున్నారని దీంతో పాడి రైతులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్రాంతికి ఇవ్వాల్సిన బోనస్ ఇవ్వకుండా చేసారన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు.

పౌష్టిక ఆహారం అందజేయడమే లక్ష్యం



విశాలాంధ్ర - చీపురుపల్లి : అంగన్వాడీ కేంద్రాల ద్వారా కేంద్రాలలో గల ప్రతి ఒక్క పిల్లవానికి పోష్టాహారాన్ని అందజేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా తీసుకున్నామని చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిఓ ఎం రాజేశ్వరి అన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలో గల కేంద్రాలన్నింటిలోనూ పిల్లల బరువులు ఎత్తులను పరిశీలిస్తున్నామన్నారు. ఈ నేపద్యంలోని చీపురుపల్లి పట్టణ పరిధిలో గల రామాంజనేయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువులు ఎత్తులను పి వో సమక్షంలో పరిశీలించారు. వయసుకు తగ్గ బరువు ఎత్తు పిల్లలు సరిపడే విధంగా ఉండేందుకు కేంద్రాల వారిగా పౌష్టిక ఆహారం అందజేయుటకు లక్ష్యంగా తీసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడి సూపర్వైజర్ వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త బి రాము తదితరులు పాల్గొన్నారు.

కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలి



విశాలాంధ్ర-దత్తరాజేరు: సర్వేంద్రియాల లో కళ్ళు చాలా ప్రధానమైనవి అని కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని విజయనగరం వైష్ణవ కంటి సంరక్షణ కేంద్రం చైర్మన్ చిట్టి రమణారావు ఆధ్వర్యంలో కంటి వైద్యులు డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం టీ బూర్జవలస గ్రామంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు ప్రారంభించారు. గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించగా 12 మందిని ఆపరేషన్ కోసం సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి క్రాంతికుమార్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బానాది పంచాయతీ కార్యదర్శిపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని వేపాడ మండలంలోని బానాది గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న మూర్తిపై మాజీ ఎమ్మెల్యే కడుబడి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రీవెన్స్‌కు వేపాడ మండల జెడ్‌పిటిసి శానాపతి అప్పారావు, ఎంపిపి దొగ్గ సత్యవంతుడుతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. అంబేద్కర్‌కు పిర్యాదుని అందజేసారు. పంచాయతీ కార్యదర్శి కేవలం అధికార పార్టీ పెద్దల అండతో స్థానిక సర్పంచ్‌ను, ఉపసర్పంచ్‌ను పట్టించుకోకుండా అంతా నాఇష్టం అనేరీతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో సైతం ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈవిషయమై కలెక్టర్ స్పందించి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావును విచారణ చేయాలని సూచించారు. అనంతరం కడుబడి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక కార్యదర్శి తన విధులను రాజ్యాంగ బద్ధంగా నిర్వ హించాల్సి ఉన్నా కొందరి అండదం డలతో దారుణంగా వ్యవరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై తాము గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా రెండువారాలులో పరిష్కరిస్తానని చెప్పా రని, కానీ పరిష్కరించక పోవడంతో మరోసారి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసామన్నారు. ఇక్కడ కూడా పరిష్కరించకపోతే రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

బాలల హక్కులను కాపాడడానికి కృషి చేస్తా...

విశాలాంధ్ర-రామభద్రపురం: సమాజంలో బాలలపై రోజురోజుకు లైంగిక దాడులు పెరుగుతున్నాయని వాటినరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలని మన్యం జిల్లా ఫోకస్ రోమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఛార్జి అలమండ అప్పల రాము అలియాస్ ఆనందు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద మన్యం జిల్లా ఫోకస్ హుమన్ రైట్స్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు చేతుల మీదుగా అప్పల రాము (ఆనంద్) కు ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు అందజేశారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల మానవ హక్కుల పరిరక్షణకు ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో కృషి చేయాలని ఈ సందర్భంగా గౌరి నాయుడు కోరారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎఫ్ హెచ్ ఆర్ సి సంస్థ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని అప్పల రాము తెలిపారు. ప్రజల మానవ హక్కులకు భంగం ఏర్పడినట్లయితే అధికారుల సమన్వయంతో మానవ హక్కులు పరిరక్షిస్తారని ఆయన తెలిపారు. ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ డైరెక్టర్ కె. ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లాల్లో కమిటీలు వేసి నిబద్ధత, పారదర్శకత, మానవ హక్కుల పరిరక్షణ పై అవగాహన కలిగిన వ్యక్తులను నియమిస్తున్నట్లు ఎఫ్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు గౌరి నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా, ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులైన మానవ హక్కులకు భంగం కలిగించినట్లయితే సహించేది లేదని గౌరి నాయుడు తీవ్రంగా హెచ్చరించారు. అలాంటి వ్యక్తులపై నేషనల్ హ్యూమన్ రైట్స్, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు కే చిన్నారావు. సిహెచ్ అప్పలరాజు, వినోద్, సింహాచలం, బలరాం తదితర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిఎంఆర్ ఐటీ లో నైపుణ్య అభివృద్ధి ఐదురోజుల వర్క్ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-రాజాం : స్థానిక జిఎంఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఎంఐ సిపిఎస్ తిహాన్ ఫౌండేషన్ ఐఐటి హైదరాబాద్ ఆధ్వర్యంలో 5 రోజుల నైపుణ్య అభివృద్ధి వర్క్ షాప్ జనవరి 27న ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న వారికి డ్రోన్ల సాంకేతిక, ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా రూపొందింపబడింది. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి ప్రసాద్ మాట్లాడుతూ డ్రోన్ల అనుసంధానిత మరియు అప్లికేషన్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.అనిల్ కుమార్ ఈసీఈ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు.

అన్నంరాజుపేటలో దూడల ప్రదర్శన



విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేటలో ఎపి పశుగణాభివృద్ధిశాఖ వారి ఆర్థిక సహాయంతో కృత్రిమ గర్భధారణ జనితాడ దూడల ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ఈప్రదర్శనలో 45 దూడలు పాల్గొన్నాయి. న్యాయనిర్ణేతులుగా వెటర్నరీ పోలిక్లినిక్ ఉపసంచాలయకులు డా. మహాలక్ష్మి, జిల్లా వ్యాధినిర్ధారణాకేంద్రం సహాయసంచాలకులు డా. రాంప్రసాద్‌లు హాజరయ్యారు. వీటిలో ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను వైస్‌ఎంపిపి ఎన్నింటి విజయలక్ష్మి, సర్పంచ్ చెల్లూరి సూరిబాబు, ఎన్నింటి అప్పలరాజు, ఎన్నింటి శేషు తదితర పెద్దల చేతుల మీదుగా అందజేసారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు డా. అవనాపు అప్పలనాయుడు, డా. నరేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళ బావిలో పడి మృతి

వల్లంపూడి ఎస్ఐ బొడ్డు దేవి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన ఇటీవల అదృశ్యమైన మహిళ కంచిపాటి వాణి(46) బావిలో పడి మృతి చెంది శవమై తేలినట్లు వల్లంపూడి ఎస్.ఐ,బొడ్డు దేవి తెలిపారు. ఇందుకు సంబంధించి కుటుంబీకులు స్థానికులు అందించిన వివరాల్లోకి వెళితే కంచిపాటి వాణి గత మూడు నెలలుగా మతిస్థిమితం లేకుండా మసులుతుందని అయితే ఇంటిదగ్గర నేలబావిలో పడి పోవడంతో వాణి కనిపించలేదని ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. సోమవారం ఉదయం బావిలో శవమై తేలిందని తెలిపారు. ఈ మేరకు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచనామా చేసి పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట సిహెచ్ తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొడ్డు దేవి తెలిపారు.

పాఠశాలల సందర్శనలో ఎంఈఓలు..

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని అరిగి పాలెం వల్లంపూడిలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారులు పి.బాలభాస్క రరావు, ఎన్ నాగభూషణంలు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాటశాల పరిసరాలు తరగతి గదులు, టాయిలెట్స్,వంటగది మొదలగునవి పరిశీలించిన అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, చదివించడం, అంకెలు, సంఖ్యలు,ఇ ూడికలు, తీసివేతలు, చేయించడం, వర్కుబుక్స్ మొదలగునవి పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డొక్కాసీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకమును పరిశీలించారు. అలాగే మండల భవిత కేంద్రను సందర్శించారు.

బొంతల కోటికి ఘన సత్కారం

విశాలాంధ్ర-గజపతినగరం: ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డుకి ఎంపిక కాబడి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందిన గజపతి నగరానికి చెందిన డాక్టర్ బొంతల కోటి శంకర్రావుకు లైన్స్ ఇంటర్నేషనల్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ విజయ్ కుమార్ రాజు నేతృత్వంలో ఉమ్మడి విజయనగరం కు చెందిన లయన్స్ పూర్వ గవర్నర్లు రీజనల్ చైర్మన్లు లైన్స్ ప్రతినిధులు సత్కారం చేశారు. బెల్లాన కన్వెన్షన్ హాల్లో పూర్వ లైన్ రీజనల్ చైర్మన్ బెల్లాన లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ బొంతల కోటి శంకర్రావు విద్యారంగంలో రోజురోజుకు చేపడుతున్న వినూ త్న బోధన ద్వారా అంతర్జాతీయ ఖ్యాతి పొందడం లయ నిజానికి గర్వకారణమని విజయ్ కుమార్ రాజు కొనియాడారు. లయ నిజం ద్వారా మంతల కోటి పది సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమన్నారు ఆయన్ని సత్కరించిన వారిలో లైన్స్ గవర్నర్లు పి టి కుమార్ లయన్ డాక్టర్ ఏ గోపాలరావు లయన్ ఎం ఎస్ ఎస్ శర్మ లయన్ డి ఎస్ ఎస్ వర్మ రెండు జిల్లాల లైన్స్ ప్రతినిధులు రెడ్డి పావని రెడ్డి శేఖర్ బెల్లాన జగదీష్. బంగార్రాజు. చిన్నం నాయుడు లయన్ అధ్యక్షులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ఉపయోగపడుతున్న పశువైద్య శిబిరాలు

పశు వైద్యాధికారులు దినేష్, అవినాష్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల గోభ్యాం, ఎస్ చింతల వలస గ్రామాల్లో పశువైద్యాధికారులు దినేష్, అవినాష్ పశువైద్య శిభిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు పశు వైద్య శిభిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మండలం లో ఇప్పటికే అనేక గ్రామాలలో శిభిరాలు నిర్వహించామని తెలియజేసారు. రెండు గ్రామాల్లో 150 పశువులుకు వైద్య సేవలు, 62 పశువులుకు గర్భకోస చికిత్సలు, 60 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి, నాయకులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల పిఆర్‌టియు అధ్యక్షులుగా సిరిపురం కృష్ణ

విశాలాంధ్ర-మెంటాడ: ఎన్నికల అధ్యక్షులు దోశల పరుశురాం ఆధ్వర్యంలో రావాడ రాంబాబు పరిశీలనలో మండలంలోని ఎం ఆర్ సి కార్యాలయంలో సోమవారం పి ఆర్ టి యు నూతన కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. మండల పి.ఆర్.టి.యు అధ్యక్షులుగా సిరిపురం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కిలారి కనకారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి గొర్లె అప్పలనాయుడు , మండల మాజీ అధ్యక్షులు చెల్లూరి మధు, పి ఆర్ టియు కార్యకర్తలు, ఉపాధ్యాయులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

హెల్మెట్ ధారణతో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి

ఎస్పీ వకుల్ జిందల్

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. సోమవారం రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా విజయనగరం ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు "హెల్మెట్ అవగాహన ర్యాలీ" విజయనగరం పట్టణం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కోట జంక్షన్, మూడు లాంతర్లు, గంట స్థంభం, కే.వి. టెంపుల్, చెన్నై షాపింగ్ మాల్, రైల్వేస్టేషను రోడ్డు మీదుగా తిరిగి ఆర్టీసి కాంప్లెక్స్ చేరేంత వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరై, హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాల పాలై, గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా హెల్మెట్ ధరించుట వలన కలిగే లబ్ధిని వాహనదారులకు వివరించి, హెల్మెట్ ధారణపట్ల అవగాహన కల్పించి, ప్రతీఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చేయాలనే సంకల్పంతో జిల్లా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు. ప్రజలందరికి హెల్మ్ ధారణ పట్ల అవగాహన కల్పించి, వారిలో చైతన్యం వచ్చే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించని యెడల వాహనదారులపై ఎం.వి.నిబంధనలు ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుంబాలు వీధిన పడకూడదన్నారు. అతివేగం ప్రమాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీవకుల్ జిందల్ కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిటిసి డి.మణికుమార్, ఎం.వి.ఐలు ఎం.మురళీకృష్ణ, యు.దుర్గా ప్రసాద్, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, యూనివర్స్, సిఐలు సూరి నాయుడు, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, ఎస్.కాంతారావు, బి.లక్ష్మణరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, శ్రీనివాసరావు,ఇతర పోలీసు అధికారులు, ఆర్టీసి డిఎం, ఎస్.సి.సి. విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్, 1వ ఫ్లోర్, సాయి టవర్స్, అశోక్ నగర్, కానూరు, విజయవాడ
ఎఫ్.ఏ.నెం.386/2024 ఇన్ సి.సి. నెం.50/2023
(జిల్లా వినియోగదారుల కమీషన్, విజయనగరం)
బిట్వీన్:
ది జనరల్ మేనేజర్, పి ఎన్ బి మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇంకొకరు. ... అప్పీలెంట్స్
మరియు
బడితబోను గురమ్మ ... రెస్పాండెంట్
టు రెస్పాండెంట్:
బడితబోను గురమ్మ, భర్త: లేటు బంగారయ్య, నివాసము: దత్తిరాజేరు, ఎస్. చింతలవలస, విజయనగరం-535580.
పై అప్పీలునందు అప్పీలెంట్స్, రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా నోటీసు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీయొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ది.18-02-2025వ తేదీకి అప్పీలును వాయిదా వేసియున్నారు. కావున మీరు ది.18-02-2025వ తేదీన ఉ.10.30 గం.లకు పైకోర్టువారి ఎదుట స్వయముగా హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలయును. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది. 18-02-2025.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //
D. RAVI KIRAN, ADVOCATE
Flat No: TF-1. Surya Apartments,
Fortune Murail Park Lane,
Revenue Colon|y, Moghalrajpuram,
VIJAYAWADA-520 010, A.P.
Mobile No: 94401 57690

పాఠశాలలో పరిశుభ్రతతో పాటు కిచెన్ గార్డెన్లు పెంచాలి

విశాలాంధ్ర-వేపాడ : పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు కిచెన్ గార్డెన్ లను పెంచాలని మండల విద్యాశాఖ అధికారులు ఎస్. నాగభూషణం పి.బాలభాస్కర రావులు అన్నారు.సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో అన్ని యాజమాన్య పాఠశాలల ఆయాలకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అన్ని పాఠశాలకు కిచెన్ గార్డెన్ పెంచాలని ఆ కిచెన్ గార్డెన్ లో పండిన ఆకుకూరలు కూరగాయలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వినియోగించాలని తెలియజేశారు. పాఠశాలకు 8గంటలు నుండి సాయింత్రం పాటశాల ముగిసేవరకు పాఠశాలలలో ఉండి రోజులో నాలుగు సార్లు శుభ్రపరచాలని సూచించారు.రాత్రి కాపలాదారులు పాటశాలలొ సక్రమంగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వనరుల కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసా కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోమవారం రాజాం తెదేపా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజానేతగా ఎదిగారు. తాను ఎదగడమే కాదు, పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించారన్నారు.ఎన్నికల 226 రోజుల పాటు,3,132 కిలోమీటర్లు యువగళం పాదయాత్ర ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పూర్తి చేసి యువతకు భరోసా ను కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం లక్షలాదిగా నిలబడిన క్యాడర్ కోసం తానొక్కడుగా నిలబడాలన్న సంకల్ప బలమే లోకేష్ ను నాయకుడిని చేసిందన్నారు.ఐదేళ్లల్లో జగన్ రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులు నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే మనం సాధించామన్నారు. చంద్రబాబు పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదామిగా మారిందన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు.జగన్ రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రికొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటీని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. నేడు మరో ఇన్నొవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారు.అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సుకై పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపునే దావోస్లో నాయకత్వం వహించారు.ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారు.20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని (-6డి) సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయన్నారు.వెళ్ళిన ప్రతి చోట రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్ కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు అంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారు.భేటీ అయిన ప్రతీ పారిశ్రామికవేత్త తమ ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో చర్చించి తప్పకుండా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడతామిన సానుకూలంగా స్పందించారు. కానీ జగన్ రెడ్డిలా చేతకాని ప్రభుత్వంలా దావోస్ వెళ్ళకుండా ఇంట్లో కూర్చొని పబ్జీ ఆడుకోలేదు.మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు.దావోస్ లో పర్యటించిన నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కలిసినంత మంది పారిశ్రామికవేత్తలను జగన్ రెడ్డి జీవితంలో కలిసి ఉండరు.2019లో వైసీపీ వచ్చాక 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారన్నారు.ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయి, యువతకు 40 వేలమందికి ఉద్యోగావకాశాలు లభించాయి.ఒక్క జూమ్ కాల్తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్ ది. జనవరి 8న విశాఖలో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోది శంకుస్థాపన చేశారు.టీసీఎస్, బీపీసీఎల్, రిలైన్స్, గ్రీన్కో, ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గురవాన నారాయణరావు,వంగా వెంకటరావు, జరాజాన నీలయ్య తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను తక్షణమే చట్టపరిధిలో పరిష్కరించాలి : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం నిర్వహించారు.ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకువివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 34 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 12, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, మోసాలకు పాల్పడినట్లుగా 8,ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలనుపరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారాస్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలనిఅధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి,ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జామి గ్రంథాలయంలో అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో ఉన్న శాఖా గ్రంథాలయాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయఅధికారి బోని లక్ష్మి అకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా గ్రంథాలయాన్ని పూర్తిగా పరిశీలించి, అనంతరం రికార్డులను తనిఖీ చేసారు. గ్రంథాలయం పనితీరుపై పాఠకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రంథాలయ అధికారి సోమునాయుడుతో మాట్లాడుతూ గ్రంథాలయాలకు పంచాయతీల ద్వారా రావాల్సిన పన్నులను వసూలు త్వరగా చేయాలని, అలాగే గ్రంథాలయ సభ్యత్వాలకు కృషి చేయాలని సూచించారు. పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.

త్యాగరాజస్వామి ద్వితీయ ఆరాధన మహోత్సవం కరపత్రం విడుదల

విశాలాంధ్ర-రాజాం : రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, రాజాం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యుల చేతుల మీదుగా సోమవారం కరపత్రాన్ని విడుదల చేశారు. రాజాం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం డోలు సన్నాయి, బ్యాండ్ పార్టీ కళాకారుల ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా రాజాం మండలం రాజాం పట్టణంలో ఆదర్శ పురుషుడైన శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలను 28.01.2025 మంగళవారం రాజాం టి.టి.డి కల్యాణ మండపంలో ఘనంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 6.30నిమిషాల నుండి రాజాం నవదుర్గ మాత ఆలయం నుండి త్యాగరాజ స్వామి చిత్రపటం తో టి.టి.డి కల్యాణ మండపం వరకు ఊరేగింపు, శేక్సాపాను కచేరి మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు, దొంతకుర్తి త్రినాథరావు మాస్టారు, శ్రీమతి నిర్మల దంపతులకు సాయంత్రం 6గంటలకు చిరు సత్కారం, నాధస్వర కచేరి సాయంత్రం 6.30 నుండి 9.30 వరకు, పంచరత్న సేవ ఉదయం 9గంటల నుండి, నాధస్వర కచేరి 10.30గంటల నుండి, శేక్సాపాను కచేరి ఉదయం 12గంటల నుండి నిర్విహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ ఆహ్వానితులే. ఈ కార్యక్రమంలో పసుపురెడ్డి వెంకటరమణ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కొండేటి 4దుర్గారావు సెక్రటరీ, కమిటీ సభ్యులు సొనాయిల తవిటయ్య, సుందరపల్లి రాజేష్, ఎం అప్పలసూరి, తాతపూడి సూర్యనారా యణ, గణేష్ చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేసారు.

పాడి పశువులకు ఉచిత చికిత్సలు-పశువైద్యాధికారి డాక్టర్ గాయత్రి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని రంగరాయపురం గ్రామంలో సోమవారం పాడి పశువులకు ఉచిత చికిత్సలు నిర్వహించామని పశు వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, జంతు సంక్షేమ పక్షోత్సవాలు లో భాగంగా 27 మంది పాడి రైతులకు చెందిన పశువులకు 10 కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు, 22 చూలు తనిఖీలు, 31 గర్భ కోసం వ్యాధులకు చికిత్సలు, 55 సాధారణ చికిత్సలు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 45 వెయ్యిలు, 80 పడ్డ పశువులకు, 400 గొర్రెలు, మేకలు కు నటల నివారణ మందులు పంపిణీ చేయడమైనది అని తెలిపారు. జంతు సంక్షేమ పక్షాత్సవాలలో (జనవరి 14 నుంచి 30 వరకు) భాగంగా రైతులకు సంక్షేమం కోసం అవగాహన కల్పించడం మైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి చేతులు మీదుగా రైతులకు మినరల్ మిక్చర్ ఇప్పించడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పాడి రైతులు, గొర్రెలు, మేకలు కాపరులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-చీపురుపల్లి: అంతర్జాతీయ ఎలక్ట్రికల్ వర్కర్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని చీపురుపల్లి గరివిడి మెరకముడిదాం మండలాల్లో గల ఎలక్ట్రీషన్స్, ప్లంబర్లు, భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గరివిడి పట్టణంలోని రైల్వే బ్రిడ్జి నుండి చీపురుపల్లి లోని మూడు రోడ్ల కూడలి వరకు సుమారు 100 మంది ద్విచక్ర వాహనాల పైన ర్యాలీ నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన శ్రీ కనకదుర్గ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు శ్రీహరి, నాగరాజు, కమిటీ మెంబర్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువ గళం పాదయాత్ర రెండేళ్లయిన సందర్భంగా ఆనందోత్సవాలు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సీనియర్ నాయకులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండలరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలిత కేక్ కట్ చేసి సంబరాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు టాటా కన్సల్టెన్సీ యూనిట్ మాల్ బి పి సి ఎల్ అపోలో యూని మాల్ ఎన్ టి పి సి వివిధ కంపెనీల ద్వారా యువతకు చాలా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అలాగే వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అధిగత పాలు చేశారని ఈ ఏడు నెలల కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలందరూ ప్రోత్సహించాలని ఆశీర్వదించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వైసీపీ నాయకులు గొప్పలు చెబుతున్నారు తప్ప చేసేది ఏమీ లేదు కోపం ప్రభుత్వం అభివృద్ధి దిశగా కోట్లాది రూపాయలు తెచ్చి మంచి ఆలోచనతో ముందుకు తీసుకొని పోతుందన్నారు. వైసిపి వారు బురద చల్లడం తప్ప చేసిందేమీ లేదు అన్నారు పాదయాత్రలో అనేక కార్యక్రమాలు హామీలు ఇచ్చి నెరవేరుస్తున్న ఘనత టిడిపి పార్టీ దేని అన్నారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మక్కువ శ్రీధర్. పివివి గోపాల్ రాజు. ప్రదీప్ కుమార్. గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు. కోరాడ కృష్ణ. లెంక సత్యనారాయణ. మిత్తి రెడ్డి ఈశ్వరరావు. బొద్దు ఉమామహేశ్వరరావు. రాంజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసాల సాగుతో రైతులకు మేలు అసిస్టెంట్ డైరెక్టర్ శారద

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రభుత్వం అమలు జరుపుతున్న ఉపాధి హామీ పథకం ద్వారా బహు వార్షిక పశు గ్రాసాల సాగు పైన రైతులు దృష్టి సారించి లాభాలు పొందాలని పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ శారద అన్నారు. పశువైద్యాల శిబిరాల నిర్వహణలో భాగంగా సోమవారం నాడు చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 10 నుండి 15 సెంట్లు భూములలో రైతులు పశుగ్రాసాన్ని పండించి ప్రభుత్వం నుండి 7000 రూపాయల నుండి 32 వేల రూపాయల వరకు లబ్ధి పొందగలరని ఆమె సూచించారు. వైద్య శిబిరంలో భాగంగా 590 పశువులకు, 136 దూడలకు, 8 వందల గొర్రెలకు మేకలకు వైద్య చికిత్సలు అందజేయడంతో పాటు నట్టల నివారణ మందు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి పశువైద్యశాల అధికారులు ఎల్ వాసుదేవరావు, కర్లాం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తలగాం ఎస్సీల కు భూమిని అప్పగించాలి

విశాలాంధ్ర-వంగర: ఎస్సీల భూమి మీద ఉన్న పెత్తందార్లులను తొలగించి ఎస్సీలకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు.తలగాం గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబరు 6లోఉన్నటువంటి ఈ 16.73 ఎకరాల భూమి ని ఎస్సీలకు అప్ప గించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా (ఆందోళన) చేపట్టారు. దళితులకు సంబంధించిన ఈ భూమిని పెత్తందార్లు కట్టబెట్టారని, ఎస్సీల భూమిని వెంటనే అప్పగించాలని నినాదాలుచేశారు. అంతేకాక 30 ఏళ్లక్రితం సాగు చేస్తుండే వాళ్ళమని,నాటిఅధికారులు ఈ భూమిని పెత్తందార్లు కు పట్టాలు చేసి ఎలా చేశారని నినాదాలు చేశారు.ఈ విషయమై గత రెండు సంవత్సరాలుగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పట్టాలురద్దు చేయించామని అనంతరం ఈ భూమిని నీటిపారుదల శాఖాధికారులకు అప్పగించారని నినాదాల్లో వివరించారు.అయిననూ పెత్తందారులు సాగు చేస్తున్నారని వారిని తొలగించాలని నినాదాలు చేశారు. ఎస్సీ లకు ఆ 16 ఎకరాల భూమి ని ఇంతవరకూ అప్పగించలేద ని,వెంటనే అప్పగించాలని నినాదాలుచేశారు. అనంతరం ఈ సందర్భంగా తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ గతంలో సన్యాసి చెరువులో తలగాం ఎస్సీలు సాగు చేసిన ఈ భూమిని పెత్తంధారులకుపట్టాలు ఎలా ఇచ్చారని సంబంధిత అధికారుల పై మండి పడ్డారు. పట్టాలు కేన్సిల్ చేసి మరలా ఈ చెరువులో గల భూమిని మద్దివలస,కొత్తవలస,కొప్పరవలస పెత్తందారుల సాగు చేస్తున్న సంబంధిత అధికార్లు పట్టించుకోక పోవటానికి గల కారణాలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే భూమి పై నున్న పెత్తన్ దారులను తొలగించిఎస్సీల కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు దీక్షలు చేపడతామన్నారు.

లాగిన్ లో ఉన్న వినతులు వెంటనే చూడాలి

- రీ ఓపెన్ అయిన వినతులను విచారణ చేసి పంపాలి
- పిజిఆర్ఎస్ కు 174 వినతులు
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను లాగిన్లో అధికారులు ఎప్పటికప్పుడు చూడాలని, ఇంకనూ చూడవలసిన కాలంలో ఎప్పుడు చూసినా సున్నా కనపడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. వివిధ శాఖల అధికారుల వద్ద చూడకుండా ఉన్న వినతులు వెంటనే చూడాలని ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. అంతకు ముందు అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసు లు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్లో పదే పదే దరఖాస్తులు పెట్టేవారు , అలవాటుగా ప్రతి వారం పెట్టేవారి వివరాలను సమర్పించాలని , వారి వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ కు 174 వినతులు అందాయి. కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ , జేసి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 174 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 119, వినతులు అందాయి. పంచాయతి రాజ్ కు 03, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 17 వినతులుఅందాయి. మున్సిపాలిటీకి 08, జిఎస్డబ్ల్యు కు 09 అందగా, వైద్య శాఖకు 08, విద్యుత్ శాఖకు 03 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి. రిపబ్లిక్ డే సందర్భంగా పోలీస్ పెరేడ్ లో స్టాల్స్ ఏర్పాటు చేసిన శాఖల అధికారులకు పిజిఆర్ఎస్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశంసా పాత్రలను అందజేశారు. డి.ఆర్.డి.ఏ, పౌర సరఫరాలు , వ్యవసాయం, పశు సంవర్ధకం , మత్స్య, వైద్య , స్కిల్ డెవలప్మెంట్ , కాలుష్య నియంత్రణ , సర్వే ల్యాండ్ రికార్డ్స్ , ముఖ్య ప్రణాళికాధికారి, గిరిజన సంక్షేమం, ఐ.సి.డి.ఎస్., సెంచూరియన్ యూనివర్సిటీ శాఖల అధికారులు ఈ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

చింతాడ, ఎఆర్పేటలలో పశువైద్యశిబిరాలు నిర్వహణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని చింతాడ, ఎఆర్పేట గ్రామాలలో సోమవారం పశువైద్యశిబిరాలను నిర్వ హించారు. చింతాడ గ్రామంలో వైద్యాధికారిణి డా. గీతారాణి ఆద్వర్యంలో నిర్వహించిన శిబిరానికి పావాడ, చింతాడ సర్పంచ్లు జాగరపు జ్యోతి, అప్పాన సుబ్రహ్మణ్యం, ఎంపిటిసి నరసింహనాయుడులు హాజరయ్యారు. ఈ శిబిరానికి చికిత్స నిమిత్తం 70మంది రైతులు తమ పశువులను తీసుకువచ్చారు. వైద్యశిబిరాన్ని పశుసంవర్ధకశాఖ డిడి దామోదరరావు పర్యవేక్షించారు. ఎఆర్పేటలో నిర్వహించిన శిబిరానికి జిల్లా అధికారులు డా. మహాలక్ష్మి, డా. రాం ప్రసాద్లు హాజరై పర్యవేక్షణ చేసారు. పశువైద్యాధికారులు డా. అవనాపు అప్పలనాయుడు, డా.నరేష్కుమార్లు గ్రామంలోని పశువులకు చికిత్సలు అందించారు. ఈకార్యక్రమానికి గ్రామంలోని పెద్దలను ఆహ్వానించారు.

అవార్డు గ్రహీతలకు సత్కరించిన పారిశ్రామికవేత్త కొత్త సాయి ప్రశాంత్

విశాలాంధ్ర-రాజాం : ఎన్నికల ఉత్తమ నియోజకవర్గ సహాయ అధికారి అవార్డు అందుకున్న రాజాం తహశీల్దార్ ఎన్. కృష్ణంరాజు, రిపబ్లిక్ డే అవార్డు పొందిన రాజాం మున్సిపల్ ఏ.ఈ. రామ్ వెంకట్ రాజ్ ను రెడ్ క్రాస్ రాజాం చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్ సోమవారం సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆతవ రోడ్డు తక్షణమే నిర్మించాలి

ధర్నా చేపట్టిన గ్రామస్తులు

మద్దతు తెలిపిన డిసిసిబి మాజీ చైర్మన్, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు.

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆతవ రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం సోంపురం ఆనందపురం ఆర్ అండ్ బి రహదారికి అనుకొని ఆతవ జంక్షన్లో గ్రామస్తులు ధర్నా చేపట్టారు.గ్రామస్తులు చేపట్టిన ఈ ధర్నాకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు,సిపిఎం జిల్లా నాయకులు చల్లా జగన్, మండల మాల మహానాడు అధ్యక్షుడు దేభార్క్ కిరణ్,పలు ప్రజా సంఘాల నాయకులు గొల్ల ఈశ్వరరావు తదితరులు తమ మద్దతు ప్రకటించి రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా బహుజన ఉద్యమకారుడు గ్రామానికి చెందిన ఆతవ ఉదయభాస్కర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు ఆతవ రహదారిని పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.గ్రామం నుండి ఎటువైపు వెళ్ళాలన్నా రోడ్డు సౌకర్యం లేకపోగా వేసిన మెటల్ రోడ్డు తారు రోడ్డుగా మారుస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదన్నారు.అలాగే రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయడంవిచారకరమన్నారు.ఏళ్ల తరబడి రాళ్లు తేలి రాకపోకలకు కనీస సౌకర్యం లేని రహదారిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఆతవ రోడ్డు పనులు తక్షణమే చేపట్టిన వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కెర్రి దేముడు, మాజీ సర్పంచ్ బోని నాగరాజు, దప్పు అప్పలరాజు, చప్ప నూకరాజు గ్రామం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామి

ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన యొక్క శ్రమ ఫలితం స్పష్టంగా కనిపిస్తుందని కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీనాయన) అభినందనలు తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రని సోమవారం ప్రారంభించి, రాష్ట్ర ప్రజలలో పెనుమార్పును తీసుకువచ్చి, రాష్ట్ర భవిష్యత్తును కాపాడి నందుకు ఎమ్మెల్యే బేబీనాయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది.. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి నెట్టివేయబడిందని, మళ్లీ నూతన వెలుగులు తీసుకురావడంకోసం తండ్రీ కొడుకులు రేయింబవళ్లు కష్టపడుతున్నా రన్న విషయం రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది.తెలుగు ప్రజలకు ఐటీ రంగాన్ని పరిచయం చేసి, తెలుగువాడి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని అన్నారు. మళ్లీ మరో ఇన్నోవేషన్ కు శ్రీకారం చుట్టి, ఏఐ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారు.20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దావోస్ వీధుల్లో సీఎం చంద్రబాబు , ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి శ్రమ సత్ఫలితాలను ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించారు.. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకుని, పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అమలుచేస్తున్న పాలసీలకు ఆకర్షితులై అనేక దేశ విదేశీ సంస్థలు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారు.. గత ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన కొన్ని కంపెనీలను తరిమేశారు, జే ట్యాక్స్ పేరుతో పారిశ్రామికవేత్తలను బెదిరించి, పారిశ్రామిక అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆరోపించారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి సుమారు రూ11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీ ని ఒక బ్రాండ్ గా తీర్చిదిద్దింది ఘనత సీఎం చంద్రబాబు కే దక్కిందన్నారు.ఇప్పటికీ రాష్ట్రానికి రూ5,00,000 కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి, కొన్ని సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించారని. 40 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు.టీసీఎస్, బీపీసీఎల్, రిలయన్స్, గ్రీన్ కో, ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నారని అన్నారు.

ఏబీవీపీ ఏపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నికైన ముప్పిడి సంపత్

విశాలాంధ్ర-మెరకముడిదాం : జనవరి 24, 25, 26 తేదీల్లో విశాఖపట్నం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ వేదిక జరిగినటువంటి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహాసభలు విజయవంతముగా నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా ప్రస్తుతం విజయనగరం జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బైరిపురం గ్రామానికి చెందిన ముప్పిడి సంపత్ ను రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబెర్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ముప్పటి సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన ఆర్గనైజేషన్ ఏదైనా ఉంది అంటే అది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని,విద్యార్థుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నూరు శాతం సఫలీకృతం చేస్తానని నన్ను నమ్మి నాకు ఈ బాధ్యత ఇవ్వడం నాకుమరింత బాధ్యత పెరిగిందని, సమస్యల మీద పోరాట బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర కార్యాలయానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను విలేకరుల సమావేశంలో తెలిపారు.

తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తంచేసిన భూ బాధిత మహిళ

విశాలాంధ్ర-వంగర : తనసాగులో నున్న తనభూమినీ ఎంత సొమ్ము తీసుకొని భూమి తో ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి ఎల కట్టబెట్టారని మండలంలో శ్రీహరిపురం గ్రామానికి చెందిన భూ యజమాని శెట్టి జ్యోతి,ఆమె కుమార్తె పార్వ తి తదితరులు తహసీల్దార్ పై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ భూమితో ఎటువంటిసంబంధం లేనివ్యక్తికి కట్ట బెట్ట వలసిన అవసరం ఏమొచ్చింది పెద్దయెత్తున ఆమె,కుటుంబసభ్యులు మండిపడ్డారు.శ్రీహరిపురం గ్రామంలో నున్న నా పంట భూమి సర్వే నంబరు 40-3లో0-36 సెంట్లు బుగత చెరువు పక్కన మా గ్రామానికి చెందిన ఉత్తరా వెల్లి నాగ భూషణ నాయుడుకి నున్నట్లు వారు తాజశీల్దార్ కు వివరించారు. ఈ భూ వివాదాన్ని వెంటనే క్లియర్ చేసి నా భూమిని నా పేరున నమోదు చేయాలని వారు తహసీల్దార్ ధర్మరాజు కు గ్రివెన్సలో ధరఖాస్తు అందజేశారు. ఈ తప్పుదు అదంగులు లంచం తీసుకుంటూ చేశారని శెట్టి జ్యోతి ఫిర్యాదు తదితర వాటిపై తహసీల్దార్ డి దర్మరాజును వివరణ కోరగా దీనిపై డిప్యూటీ తహసీల్దార్ తో దర్యాప్తుచేయనున్నామని వివరిస్తూ, ఎటువంటి లంచం తీసు కోలేదని స్పష్టంచేశారు.ఆమెకి న్యాయం చేస్తామన్నారు.

12వ పిఆర్సిని తక్షణమే వేసి 30శాతం ఐఆర్ ఇవ్వాలి

ఎస్టియు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : 12వ పిఆర్సిని తక్షణమే వేసి ఉద్యోగులకు 30శాతం ఐఆర్ ఇవ్వాలని ఎస్టియు డిమాండ్ చేసింది. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టియు) జిల్లా అధ్యక్షుడు కె.జోగారావు అధ్యక్షతన జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో జోగారావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలు పిఎఫ్, రుణాలు,ఎపిజిఎల్ఐ రుణాలు, పిఆర్సి బకాయిలు, డిఎ బకాయిలు, సరెండర్లీవ్ బకాయిలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేసారు. జిల్లా ప్రధానకార్యదర్శి చిప్పాడ సూరిబాబు మాట్లాడుతూ పాఠశాల విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జారీ చేసిన 117 జీవో రద్దు చేయడంలోప్రత్యామ్నాయ మార్గాలను పెద్దగా ప్రయోజనం ఉండదని, వాటిని సవరించాలని సూచించారు. నాణ్యమైన విద్యాభోదన, విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 1:30గా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.మురళి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎ.స్వామి,, ఎస్.బంగారయ్య, అదనపు ప్రధాన కార్యదర్శిపి.రాంబాబు, కార్యదర్శులు పి,.అర్జునుడు, పడాల రమణ,, టి. నాగేశ్వరరావు, బొబ్బిలి ఈశ్వరరావులు పాల్గొన్నారు.

రెండు గ్రామాలలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో సోమవారం ఆమిటి, చిన్నయ్య పేట గ్రామాలలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు, మండల పసవైద్యాధికారి జె. నరేంద్ర కుమార్, వైద్యాధికారి డాక్టర్ ఈ. అరుణ ఆధ్వర్యంలో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో వచ్చిన పశువులకు 242 సాధారణ చికిత్సలు54 గర్భకోశ వ్యాధులు కు చికిత్సలు,7 కృత్రిమ గర్భధారణ,46 చూడి పశువులకు చికిత్స చేయడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా202 మంది పాడి రైతులకు లబ్ది చేకూరిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కె.లవణ కుమార్, మరి పిశంకర్రావు, రైతులుపశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.రావివలస, ఇప్పలవలస గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు

పాడి రైతులకి వైద్యాధికారిణి హైమావతి అవగాహన

విశాలాంధ్ర-మెరకముడిదాం: పశు ఆరోగ్య శిబిరాల్లో ఎం. రావివలస మరియు ఇప్పలవలస గ్రామాల్లో కల్పి 469 పశు వులు మరియు దూడలకు ,197 సన్న జీవాలకు నట్టల మందులు పట్టడం జరిగింది.12 పశువులకు గాను ఎద ఇంజెక్షన్ చేయటం జరిగింది.56 పశు వులకు చూడి పరీక్షలు నిర్వహించటం జరిగింది, 66 పశువులకు గాను ఎదకు రాని, చూలు కట్టని మరియు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించటం జరిగింది. 100 సన్నజీవాలకు గాను షీప్ పాక్స్ మరియు గోట్ పాక్స్ టీకాలు వేయటం జరిగింది,400 కోళ్లకు ఫౌల్ బాక్స్ టీకాలు వేశామని మరియు పశు పోషకులకు పశు పోషణలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించామని మండల పశు వైద్యధికారిణి హైమావతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,రైతులు మరియు మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రిజర్వాయర్లు పూర్తికాని చోట ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటి సరఫరా

అమృతధార ప్రాజెక్టుపై కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో అమృతధార పథకం కింద రిజర్వాయర్ల ద్వారా గ్రామాలకు శాశ్వత తాగునీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించేటపుడు ఆయా ప్రాంతాల్లోని సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లలో నీటిలభ్యత సాధ్యాసాధ్యాలను దృష్టిలో వుంచుకోవాలని కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ గ్రామీణ నీటిసరఫరా అధికారులను ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన, నీటిలభ్యత పుష్కలంగా వున్న సాగునీటి ప్రాజెక్టుల నుంచి మాత్రమే ఈ పథకానికి నీటి సరఫరా జరిగేలా ప్రతిపాదనలు చేయాలన్నారు. గ్రామీణ నీటిసరఫరా శాఖ ద్వారా జిల్లాలోని గ్రామాలకు శాశ్వత నీటిసరఫరాకు ఉద్దేశించి చేపడుతున్న అమృతధార పథకంపై జలవనరులు, గ్రామీణ నీటిసరఫరా అధికారుల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యంగా తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టు ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగ మండలాలు, గుర్ల మండలానికి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తారకరామ తీర్థసాగరం పనులు ప్రస్తుతానికి పూర్తికానందున అందుకు ప్రత్యామ్నాయాలు ఆలోచించి నెల్లిమర్ల నియోజకవర్గ పరిధి గ్రామాలకు ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటిసరపరాకు అన్వేషించాలన్నారు. అవసరమైతే మద్దువలస ప్రాజెక్టు నుంచి నీటి సరఫరాపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. మిగిలిన ప్రాజెక్టుల ద్వారా నీటిసరఫరాకు సంబంధించి కూడా ప్రాజెక్టుల వారీగా సమావేశంలో చర్చించారు. మద్దువలస ప్రాజెక్టు ద్వారా 8, తాటిపూడి ద్వారా 9, తోటపల్లి ప్రాజెక్టు ద్వారా 4, ఆంధ్ర రిజర్వాయరు ద్వారా ఒక మండలానికి, తారకరామ తీర్థసాగరం ద్వారా 5 మండలాలకు కలసి మొత్తం జిల్లాలోని 1621 గ్రామాలకు 2058 నాటికి పెరిగే జనాభా అవసరాల మేరకు ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంచనాలు రూపొందించామని గ్రామీణ నీటిసరఫరా శాఖ ఎస్.ఇ. కవిత చెప్పారు. రూ.3300 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జలవనరుల శాఖతో సమన్వయ సమావేశం నిర్వహించిన తర్వాత మాత్రమే ప్రతిపాదనలు రూపొందించాలని గ్రామీణ నీటిసరఫరా ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆదేశించారని ఆ మేరకు సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎస్.ఇ. పేర్కొన్నారు. సమావేశంలో తారకరామ తీర్థ సాగరం ఎస్.ఇ. స్వర్ణకుమార్, ఇ.ఇ. అప్పలనాయుడు, డి.ఇ. హరికృష్ణ, జలవనరుల శాఖ ఇ.ఇ. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. బోర్ల మరమ్మత్తులకు ఫిబ్రవరి 1 నుంచి క్రాష్ ప్రోగ్రాం వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గ్రామీణ నీటిసరఫరా అధికారులను ఆదేశించారు. వేసవిలో నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశంలో ఆరా తీశారు. ఫిబ్రవరి 1 నుంచి బోర్ల మరమ్మత్తులు చేపట్టేందుకు క్రాష్ ప్రోగ్రాం చేపడుతున్నట్టు ఎస్.ఇ. కవిత వివరించారు. భూగర్భ జలశాఖతో సమన్వయం చేసుకొని వేసవిలో భూగర్భ జలాల లభ్యతను తెలుసుకొంటూ అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంగన్ వాడీల్లో మరుగుదొడ్లు నిర్మాణం, బోర్ల తవ్వకాలపై సమీక్షించారు. సమావేశంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ బి.వి.సత్యనారాయణ, డ్వామా పి.డి. శారదాదేవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరక్టర్ సుధారాణి, డి.ఇ.ఓ. మాణిక్యం నాయుడు, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఇ. లక్ష్మణరావు, వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి, గిరిజన సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసరావు, భూగర్భ జలశాఖ అధికారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. .

రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి

యువగళం చేపట్టి 2 సంవత్సరాలైన సందర్భంగా కేక్ కటింగ్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: రాష్ట్రంలో యువగలం మొదలుపెట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆనందాలను పంచుకున్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు. సోమవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ యువకులం ప్రారంభించి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో రాక్షసుడు మూరు?డు పాలన అంతం చేయడానికి టిడిపి జాతీయ కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చే ప్రారంభించబడినది యువ గళం పాదయాత్ర అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలతో రాష్ట్ర వ్యాప్తంగా మమేకమై లోకేష్ రాష్ట్రంలో ఉన్న అన్ని కష్టాలను తెలుసుకున్నారు అన్నారు. రాష్ట్రంలో మూడవసారి ముఖ్యమంత్రిగా ఆయన చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తెచ్చిపెడితే గత ఐదు సంవత్సరాల్లో మూర?పు పాలనతో తెచ్చిన పరిశ్రమలన్నీ వెనక్కి వెళ్లిపోయాయి అన్నారు ఈనాడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి వెనక్కి వెళ్ళిపోయిన పరిశ్రమలన్నీ రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయన్నారు. అందుకు ఉదాహరణగా లూలూ సెంటర్ విశాఖపట్నం, టి సి ఎస్, యూనిటీ మాల్, యూట్యూబ్, ఎన్ టి పి సి, టూరిజం ద్వారా తాజ్ హెూటల్స్ ఓబెరాయ్ వీటి ద్వారా యువతకు వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది అన్నారు. లోకేష్ బాబు దావోస్ పర్యటనలో అనేక పరిశ్రమ అధినేతలతో అనేకసార్లు మీటింగ్లో పాల్గొని రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, రాజేష్ బాబు, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, అవనాపు విజయ్, గంట్రేడి సత్యనారాయణ, బొబ్బాది ఈశ్వరరావు, కనకల మురళీమోహన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.